క్లుప్తంగా

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్

ఏన్కూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కోరారు. మండలంలోని తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తిని చూశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాణోత్ సురేష్‌నాయక్, మేడ ధర్మారావు, భూక్యా లాలునాయక్, చంద మామ నర్సింహారావు, ఆరెం సుహాసిని, ముక్తి లక్ష్మీనారాయణ, వీరు నాయక్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గొడవలు వద్దు.. రాజీ ముద్దు

ఏన్కూరు: గొడవలు వద్దు.. రాజీ ముద్దని ఎస్సై సాయికుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 11న ఖమ్మం కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని ఫిబ్రవరి 1 నుంచి 11 వరకు మీపై కాని మీకు తెలిసిన వాళ్లపై కాని ఏమైనా కేసులు ఉంటే రాజీపడి హాజరనట్లయితే ఆ కేసులు పూర్తిగా తీసివేయనున్నట్లు తెలిపారు. రాజీకి వచ్చే ఫిర్యాదు దారుడు నేరస్తుడు తమ యొక్క ఆధార్‌కార్డు తీసుకొని కోర్టుకు రావాల్సిందిగా కోరారు. మిగతా వివరాల కోసం 9959124755, 7901144236 ఫోన్ నంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

సీనియర్ పెన్షనర్లకు సన్మానం



సీనియర్ పెన్షనర్లను సత్కరిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పెన్షర్లను ఆ సంఘం మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం ప్రతాపరెడ్డి, రాఘవరపు కోటేశ్వరరావు, తదితర నాయకులు శీలం పట్టాబి సీతారామిరెడ్డి, ఎస్ అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, పుల్లయ్య, మంగతాయారు, సీతారామయ్య, పద్మావతిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు పూర్ణచందర్‌రావు, వెంకటేశ్వరరావు, రవీందర్‌రావు తదితరులున్నారు.

కంటి వెలుగు విజయవంతం



కంటి పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

వైరారూరల్: తాటిపూడిలో వైరా లయన్స్‌క్లబ్ కంటి ఆస్పత్రి వైద్యుడు శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతమైందని తాటిపూడి ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నల్లమల భాందవి తెలిపారు. సుమారు 12 రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 710 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 250 మందికి కళ్లజోడులు అందించినట్లు వివరించారు. సూపర్‌వైజర్ అనంతరాములు, ఆరోగ్యశాఖ సిబ్బంది పి.కిరణ్‌కుమార్, సీహెచ్.శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, పి.ఉమాజ్యోతి, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

పెనుబల్లి: యాదవ, కురమ సంఘం ఐక్య వేదిక క్యాలెండర్‌ను జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవులు, కురమలు ఐక్యంగా కలిసి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు రవి, గోవిందరావు, కుటుంబరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్' ఆర్టీసీ డీఎం

మధిర: మధిరలో మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ దేవదానం సోమవారం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు మధిర డిపో పరిధిలో ఉన్నటువంటి సమస్యలపై ప్రయాణికులు 9959225961 నంబర్‌కు డయల్ చేయాలని కోరారు.

అడ్డగోలుగా నిర్మాణాలు

- ఇరుకు వీధుల్లో.. భారీ అంతస్తులు
- సెల్లార్‌లోనే వ్యాపార కేంద్రాలు..
- కనిపించని భద్రతా ప్రమాణాలు..



సత్తుపల్లి పట్టణం వ్యూ



ఓ కాంప్లెక్స్‌లోని సెల్లార్‌లో బట్టల షాపు



హైపర్ షోరూంలోని సెల్లార్‌లో ఉన్న గోడౌన్

సత్తుపల్లిటౌన్: పట్టణీకరణ పెరుగుతుండటంతో జిల్లాలోని సత్తుపల్లి, వైరా, మధిర మున్సిపాలిటీలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. ప్రతి కాలనీలోనూ నూతన భవన నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే ఇష్టారీతిన బహుళ అంతస్తుల నిర్మాణాలు కట్టడంతో భద్రతా ప్రమాణాలను గాలికొదిలేస్తున్నారు. ఇటీవల సికింద్రాబాద్‌లోని ఓ వాణిజ్య భవనంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం ఎంతటి నష్టాన్ని మిగిల్చిందో అందరికీ తెలిసిందే. ఈ ఘటనతో ప్రభుత్వం అప్రమత్తమై బహుళ అంతస్తులు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, విద్యా సంస్థల భవన సముదాయాల్లో ఫైర్ సేఫ్టీపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ కలెక్టర్ రాధికాగుప్తా ఇటీవల సత్తుపల్లి మున్సిపాలిటీలోని షాపింగ్‌మాల్స్‌ను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆదేశాల జారీ చేశారు. అయినా భవన యజమానులు అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవటంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు.

సెల్లార్లలోనే వ్యాపార దుకాణాలు..

మున్సిపాల్టీలోని పలు షాపింగ్‌మాల్స్, బహుళ అంతస్తులలోని సెల్లార్‌లలో పార్కింగ్ సదుపాయం కల్పించాలి. కానీ కొన్ని సంస్థలు షాపులు, గోడౌన్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. దీంతో వారి వాహనాలను రోడ్లపై నిలుపుతున్నారు. ఆ సమయాల్లో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. రద్దీగా ఉండే షాపింగ్‌మాల్స్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పటికీ వాటిలో అగ్నిమాపక సాధనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన సెల్లార్లు వినియోగిస్తున్నారు.

కనిపించని సెట్‌బ్యాక్..

ఇలా పట్టణంలోని పలు ఏరియాల్లో రహదారులకు ఆనుకొని సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. బహుళ అంతస్తుల్లో ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే మంటలను అదుపు చేసేందుకు ఫైరింజన్ వెళ్లే పరిస్థితి లేదు. దీంతో ఆస్తినష్టంతో పాటు ప్రజల ప్రాణాలకు ముప్పు ఉటుంది. మున్సిపాలిటీల్లోని భవన నిర్మాణాల భద్రతపై మున్సిపల్ యంత్రాంగం దృషి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

జాయింట్ తనిఖీలు చేస్తాం..



షాపింగ్‌మాల్స్, బహుళ అంతస్తుల్లోని సెల్లార్‌లలో నిర్మాణాలపై తహసీల్దార్, పోలీస్, ఫైర్ అధికారులతో కలిసి జాయింట్ తనిఖీలు నిర్వహిస్తాం. అక్రమ నిర్మాణాలు చేపడితే నోటీసులు జారీ చేస్తాం. నిబంధల మేరకే బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టాలి.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

నోటీసులు జారీ చేశాం..



బహుళ అంతస్తుల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేశాం. బహుళ అంతస్తులు నిర్మించే వారు అగ్నిమాపక సాధకాలను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలి. ఆరు అంతస్తుల కంటే పైన అంతస్తులు ఉంటే ఫైర్ ఎన్‌ఓసీ తప్పనిసరిగా ఉండాలి.

– ఐ.చంద్రశేఖర్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్, సత్తుపల్లి

రాహుల్ జోడో యాత్ర చారిత్రాత్మకం



వైరా: సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

వైరా/తల్లాడ/కల్లూరురూరల్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, సీనియర్ నాయకులు యడ్లపల్లి వీరయ్య చౌదరి, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్ అన్నారు. జోడో యాత్ర ముగింపు సంబరాలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొని కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. సోమవారం తల్లాడలోని రింగ్ రోడ్ సెటర్‌లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వారు నివాళులర్పించారు. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలల్లో నాయకులు అశోక్, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, గోవిందరావు, 15వ వార్డు కౌన్సిలర్ సురేష్, గంగారావు, శ్రీను, కొండలరావు, కుమార్, కోటేశ్వరరావు, యేసు, రాముడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, నాయకులు కృష్ణయ్య, కిరణ్, ప్రకాశరావు, బాబు, ధశరధ్‌నాయక్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, వెంకటరామయ్య, జమాల్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదిర్శి వనుకూరి నర్సింహారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటకృష్ణ, నాయకులు నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే సండ్ర పర్యటన



పెనుబల్లి: క్రిష్ణయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి/కల్లూరురూరల్: మండలంలోని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. పెనుబల్లిలలోని లంకపల్లిలో ఇటీవల ప్రమాదానికి గురైన గొల్లమండల పేరయ్యను, మాచినేని క్రిష్ణయ్య అనారోగ్యానికి గురవగా ఆయనను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కల్లూరులోని కొర్లగూడెం గ్రామానికి చెందిన చాట్ల అప్పారవు, కరునమ్మ దంపతుల కుమార్తె మానస, ప్రనికర్ పరిశుద్ధ వివాహ వేడుకకు సోమవారం ఎమ్మెల్యే హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్రావు, ముత్తం పురుషోత్తం, సీహెచ్.రవికుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రామారావు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి, అనీల్, సుదర్శనం, సిద్దు, వెంకటేశ్వర్లు, పుల్లారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సుధారాణి

సత్తుపల్లిరూరల్: మండలంలోని రుద్రాక్షపల్లికి వచ్చిన ఒడిశా వలస కార్మికులకు సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ సోమవారం నిత్యావసరాలను అందించింది. 11 కుటుంబాలు ఇక్కడ ఇటుక బట్టీల్లో పని చేస్తున్నాయి. ఈ క్రమంలో వారిపేద స్థితిని గమనించిన సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా ఒడిశా కార్మికులు సుధారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగికి తోపుడు బండి వితరణ

పెనుబల్లి: మండలంలోని చౌడవరం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు కలకోట అప్పారావుకు అభయా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తోపుడు బండిని వితరణగా అందజేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు అందించిన రూ.10 వేల విలువైన తోపుడు బండిని కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చలమాల నరసింహారావు, వేముల నరసింహారావు, కాపు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

వైరారూరల్: మండలంలోని అష్ణగుర్తి, రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం సువిధ వికాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.8 వేలు విలువ చేసే క్రీడా సామగ్రిని వితరణగా అందించారు. కార్యక్రమంలో సర్పంచులు మురళి, రామారావు, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, హెచ్ఎం పి.శివన్నారాయణ, వెంకటేశ్వర్లు, మన్మధరావు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

కల్లూరు రూరల్: మండలంలోని పేరువంచ జెడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో పది చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడిన కొండపల్లి సత్యజిత్‌రాయ్, హరీష్, శ్రీధర్‌లు స్టడీ మెటీరియల్‌ను సోమవారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.సుజరిత, ఉపాధాయులు మౌలాలి, శ్రీనివాసరావు, సీహెచ్.సుజాత, మధుశ్రీ, సురేష్, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

తల్లాడ: మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ తహసీల్దార్ గంటా శ్రీలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తామర పురుగు, వేరుకుళ్లు, ఎర్రనల్లితో నష్ట పోయిన మిర్చి రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోహన్‌రావు, రామలింగేశ్వర రావు, రామిరెడ్డి, రాజేశ్వరరావు, మస్తాన్, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

తల్లాడ: పౌరహక్కులను సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ ఎంపీడీఓ రవీంద్రరెడ్డి అన్నారు. తల్లాడ మండలం నూతనకల్లు గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు అధ్యతన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను దళితులు, గిరిజనులు ఎలా పొందాలనే విషయంపై వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, హెచ్ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రహ్మగర్జనను విజయవంతం చేయండి

సత్తుపల్లిటౌన్: హైద్రాబాద్‌లో ఏప్రిల్ 23న జరిగే బ్రహ్మగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్రాహ్మణసేవా సంఘం నాయకులు కొడిమెల అప్పారావు, ఊటుకూరి వినోదరావు పిలుపు నిచ్చారు. సత్తుపల్లిలో సోమవారం జరిగిన సమావేశంలో బ్రహ్మగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి తేరాల వాణి, ఎంఎస్ఆర్ శర్మ, వి.నాగభూషణం, మాదిరాజు సుధాకర్, వేణు, పుల్లారావు, హరిచంద్ర, మల్లికార్జున్ రావు, ఎస్ఎల్ నర్సింహారావు పాల్గొన్నారు.

ఎవరో వస్తారని ఎదురుచూడొద్దు..

మైనర్ కాలువను బాగు చేసుకున్న రైతులు



కాలువలోని కంపచెట్లను తొలగిస్తున్న జేసీబీ

తల్లాడ: ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా రైతులే తమ సాగు నీటి కాల్వ మరమ్మతులకు నడుం బిగించారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిరిపురం మేజరు పరిధిలోని మూడో నంబర్ మైనర్ కాలువను బాగు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన రైతులు అన్నారుగూడెం ఎస్సీ కాలనీ నుంచి బిల్లుపాడు ఏటి వరకు ఉన్న మైనర్‌కాలువ అధ్వానంగా తయారై నీటి పారుదల సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది. పలు మార్లు రైతులు కాలువను బాగు చేయాలని ఎన్ఎస్పీ అధికారులకు విన్నవించుకున్నా ఏ మాత్రం పట్టించుకోలేదు. దీంతో మైనర్ కింద రబీ సీజన్‌లో 600 ఎకరాల్లో వరి వేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో అన్నారుగూడెం రైతులు చందాలు వేసుకొని జేసీబీని తెప్పించి కాలువను బాగు చేయించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆపతి వెంకటరామారావు, తుర్లపాటి రాములు, పునాటి రామారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, దుగ్గినేని సత్యనారాయణ, బండి వెంకటరాములు, జిక్కుల లక్ష్మయ్య, మేడ నరసింహారావు, కొత్తపల్లి వెంకటి, గొడ్ల రవిబాబు, మల్లారెడ్డి, పాపినేని మధుసూదన్‌రావు, తిరుమలయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



చింతకాని: సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు మంజూరు చేస్తున్న నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సూచించారు. మండలంలోని గాంధీనగర్‌కాలనీ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ఈ మేరకు నిధులతో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం తిమ్మినేనిపాలెం, కోమట్లగూడెంలో పర్యటించిన ఆయన పలువురి కుటుంబాలను పరామర్శించారు. సర్పంచ్ కాలంగి లలిత, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్యతో పాటు నాయకులు కళావతి, ఓర్సు వీరభద్రం, గురిజాల హన్మంతరావు, మంకెన రమేష్, శేష గిరిరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, వంకాయలపాటి లచ్చయ్య, కాలంగి చలమయ్య, గడ్డం శ్రీను, నన్నక కోటయ్య, పిన్నెల్లి శ్రీను, షేక్ మదార్‌సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం..

ముదిగొండ: మండలంలోని ముత్తారం సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా వనం ఇందిరా, కమిటీ సభ్యులుగా మూల శ్రీనివాస్, దుంపటి వెంకటేశ్వర్లు, గుంజ రాము, దమ్మాలపాటి నాగేంద్రమ్మ, అడెపు నరసింహారావు, వట్టి నాగరాజులు ఆలయ కమిటీ నిర్వాహకులు, దేవాదాయశాఖ అధికారులు, జెడ్పీచైర్మన్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దుర్గ, ముదిగొండ సొసైటీ చైర్మన్ యలగొండ స్వామి, రైతు సమన్వయ మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు వెంకట్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాధాపురంలో పర్యటన..

మండలంలోని మాధాపురంలో సోమవారం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పర్యటించారు. గ్రామంలోని రైతు వేదికను మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్ బుధవారం ప్రారంభించనుండగా, జెడ్పీ చైర్మన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపీపీ హరిప్రసాద్‌తో పాటు వెంకటప్రసాద్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీల వసూళ్లు నిలిపివేయండి



రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం పట్టణ, గ్రామీణ గృహ వినియోగదారులపై విధించిన ఏసీడీ బిల్లుల వసూళ్లు వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్‌రోడ్డులోని సబ్ స్టేషన్ ముందు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వైరా నియోజక వర్గ నాయకుడు ధరావత్ రామ్మూర్తి నాయక్‌లు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ సర్కార్ ఏసీడీ పేరిట వినియోగదారులపై ఆర్థిక భారం మోపుతుందన్నారు. వైఎస్సార్ హయాంలో.. ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కార్యక్రమంల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, ఛాయాదేవి, వాంకుడోతు గోపాల్‌నాయక్, జగన్నాధం, రవి, వెంకటేశ్వర్లు, భద్రం, బాలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి..

ఏసీడీ విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నాయని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కారేపల్లి, కామేపల్లి మండలాల సంయుక్త అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మడి సందీప్, రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుకు నిరసనగా.. మంగళవారం కొత్త లింగాల విద్యుత్ కార్యాలయం ముందు నిర్వహించే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

విద్యుత్ కోతలు ఎత్తివేయాలి



వైరా: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా/ఏన్కూరు/కొణిజర్ల: విద్యుత్ కోతల ఎత్తివేసి పగటిపూట 12 గంటలు నిరంతరాయంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా నాయకుడుతాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు డిమాండ్ చేశారు. వైరాలోని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందించారు. కొణిజర్ల తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసల్దార్ దొడ్డారపు సైదులుకు వినతిపత్రం అందించారు. ఏన్కూరు మండలంలోని తిమ్మారావుపేటలో సోమవారం రైతుసంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడారు. విద్యుత్ కోతలను నిరశిస్తూ మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బొంతు సమత, రామారావు, శ్రీనివాసరావు, నరసయ్య, సాంబశివరావు, సుధాకర్, నాగేశ్వరరావు, సర్పంచ్ కృష్ణారావు, వెంపటి రాజా, నరసింహారావు, మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, మధు, రామకృష్ణ, రవీందర్, సుధాకర్, రమణ, రాజేంద్ర ప్రసాద్, పురుషోత్తం, కృష్ణ, కుటుంబరావు, జాని, వర్మ, చల్లా రాములు, లింగాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలన దినోత్సవం



బోనకల్: కుష్ఠు నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, సిబ్బంది

మధిర/బోనకల్: కుష్ఠు వ్యాధిపై సంపూర్ణ సర్వే చేయాలని దెందుకూరు వైద్యాధికారి పృథ్వీ డాక్టర్ వి.స్రవంతి తెలిపారు. మధిర మండలంలోని దెందుకూరులో, బోనకల్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కుష్ఠు వ్యాధిపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుష్ఠు రోగుల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. మండలంలో 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ భద్రు, వైద్యసిబ్బంది, సీహెచ్ఓ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కమలవాయిని, సూపర్‌వైజర్లు స్వర్ణమార్త, రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘనంగా నివాళులు

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లోని ప్రాంగణాల్లో మహాత్ముని చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమంలో గాంధీ పాత్ర ఎనలేనిదని ప్రతి ఒక్కరూ బాపూజీ అడుగుజాడల్లో పయనించాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కమాండెంట్ సయ్యద్ జమీల్‌బాషా



ఏన్కూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



ఎర్రుపాలెంలో..



కారేపల్లి: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..